క్లుప్తంగా

5న మంత్రి కేటీఆర్ రాక

సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే ఆనంద్



బ్లాక్ గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

వికారాబాద్ అర్బన్: పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి ఐటీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. అక్టోబర్ 5న వికారాబాద్‌కు రానున్నారని ఎమ్మెల్యే ఆనంద్ తెలిపారు. ఈ మేరకు బహిరంగ సభ నిర్వహించ తలపెట్టిన బ్లాక్ గ్రౌండ్‌ను గురువారం పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. రాజీవ్‌నగర్‌లో నిర్మించిన ప్రభుత్వ ఆస్పత్రితో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారని తెలిపారు. అనంతరం పట్టణంలో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఇందులో పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కమాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం మెండు



స్వచ్ఛ కార్యక్రమంలో కౌన్సిలర్, మున్సిపల్ సిబ్బంది

పరిగి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కౌన్సిలర్ కిరణ్ సూచించారు. గురువారం పట్టణ కేంద్రం 3వ వార్డులో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతపై శ్రద్ధ చూపాలని కోరారు. అప్పుడే కాలనీలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు ప్రజారోగ్యం బాగుంటుందన్నారు. అంతే కాకుండా స్వచ్ఛ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని పేర్కొన్నారు. ఇందులో మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారితో వెంకట్

మోమిన్‌పేట: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోనే ఇంటింటికీ లబ్ధి చేకూరుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డి.వెంకట్ అన్నారు. మోమిన్‌పేట గ్రామానికి చెందిన 25మంది కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు గురువారం అధికార పార్టీలో చేరగా.. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ నాయకుడు సందరయ్య ఉన్నారు.

సంక్షేమానికి ఆకర్షితులై..

దౌల్తాబాద్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండలం భాగ్యతండాకు చెందిన పలువురు గిరిజనులు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఇందులో ఎంపీపీ విజయ్‌కుమార్, జెడ్పీటీసీ మహిపాల్, పార్టీ మండల అధ్యక్షుడు ప్రమోద్‌రావు, మోహన్ రెడ్డి, సర్పంచ్ మంజులాల్ ఉన్నారు.

రేవంత్ నివాసంలో పూజలు



పూజలో పాల్గొన్న రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డి దంపతులు

కొడంగల్: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ నివాసంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అందులో భాగంగా బుధవారం నుంచి శుక్రవారం వరకు గణపతి పూజ, ఇంటి శాంతి పూజ, వాస్తు పూజ, 29న ఉదయం చండీ హోమం చేయనున్నారు. పూజా కార్యక్రమంలో రేవంత్ సోదరుడు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి దంపతులు పూజలు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా.. నేడు మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నదానం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు రేవంత్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి, ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ ఉన్నారు.

రుణాలు సక్రమంగా చెల్లిస్తే వడ్డీ వాపస్

బంట్వారం: ఖాతాదారులు బ్యాంక్ సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని తొర్మామిడి యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ సచిన్ కోరారు. ఈ మేరకు గురువారం ఆయన రైతులకు అవగాహన కల్పించారు. రుణాలను సక్రమంగా చెల్లిస్తే వడ్డీ వాపసు వస్తుందన్నారు. పంట రుణాలను గడువులోపు రెన్యూవల్ చేసుకోవాలని చెప్పారు. ఖాతాదారుల శ్రేయస్సు కోసమే పని చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో మేనేజర్ మోహన్, బీఆర్ఎస్ యూత్ వింగ్ మండల అధ్యక్షుడు గాలి బల్వంత్, మహిళా రైతులు ఉన్నారు.

మురుగు మధ్యే జీవనం

- కంపుకొడుతున్న కాలనీలు
- అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం
- ప్రజారోగ్యం పట్టని అధికారులు
- సీజనల్ వ్యాధులతో ఆస్పత్రి పాలవుతున్న ప్రజలు

పారిశుద్ధ్యం లోపించి పలు కాలనీలు కంపు కొడుతున్నాయి. ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలాలు మురికి కూపాలుగా మారాయి. వ్యర్థ జలాలు పేరుకుపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయి. ఫలితంగా ప్రజారోగ్యం గాలిలో దీపంలా మారింది. అసలే సీజనల్ వ్యాధులతో పోరాడుతున్న ప్రజలు.. ఆపై లోపించిన పారిశుద్ధ్యంతో ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈ నేపథ్యంలో 'సాక్షి' పరిగి పట్టణ పరిసరాలను విజిట్ చేయగా.. అస్తవ్యస్తమైన డ్రైనేజీ, మురుగు మధ్యే జీవిస్తున్న అనేక కుటుంబాల దుస్థితి వెలుగు చూసింది.



5వ వార్డులో ఇళ్ల మధ్యే నిలిచిన మురుగు



ఆసుపత్రిలో ఓపీ కోసం క్యూలో నిల్చున్న రోగులు

పరిగి: పారిశుద్ధ్య లోపంతో పరిగి పట్టణం అల్లాడిపోతోంది. పలువీధుల్లో కనుచూపు మేర చెదారం పేరుకుపోయి దర్శనమిస్తోంది. అస్తవ్యస్తమైన డ్రైనేజీతో దుర్గంధం వెదజల్లుతోంది. ఫలితంగా ప్రాంత ప్రజలకు ఊపిరి పీల్చుకోలేని పరిస్థితి నెలకొంది. పరిగి మున్సిపాలిటీలో 15 వార్డులు ఉన్నాయి. పట్టణంలోని పలు కాలనీల్లో డ్రైనేజీ సిస్టం సరిగా లేక.. మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. ఇళ్లమధ్య ఉన్న ఖాళీ స్థలాల్లో మురుగు జలాలు పేరుకుపోయి దోమలు, ఈగలకు ఆవాసంగా మారింది. కొరవడిన మున్సిపాలిటీ అధికారుల పర్యవేక్షణ, పారిశుద్ధ్య సిబ్బంది నిర్లక్ష్యం వెరసి ప్రజారోగ్యం ఆసుపత్రి పాలవుతోంది.

పట్టించుకోని అధికారులు

మున్సిపల్ పరిధి 5,6,9,10వ వార్డుల్లో పారిశుద్ధ్యం లోపించింది. మున్సిపల్ అనుబంధ గ్రామమైన తుంకుల్‌గడ్డలో చెత్తసేకరణ, వీధులను శుభ్రం చేయడానికి పారిశుద్ధ్య కార్మికులు రావడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇళ్ల మధ్య మురుగు నిలిచి ఇబ్బంది పడుతున్నామని, మున్సిపల్ అధికారులకు చెప్పినా పట్టించుకోవటం లేదని, తద్వారా అనారోగ్యం పాలవుతున్నామని వాపోతున్నారు.

విజృంభిస్తున్న విష జ్వరాలు



పారిశుద్ధ్యం లోపించి అపరిశుభ్రత వాతావరణంలో జీవిస్తున్నాం. ఫలితంగా మా వీధిలో అనేక మంది విషజ్వరాల బారిన పడి, ఆసుపత్రి పాలయ్యారు. పారిశుద్ధ్య సిబ్బంది రావటం లేదు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు.

– పవన్ కళ్యాణ్, 10వ వార్డు

ఇబ్బందిగా ఉంది



ఖాళీ స్థలాల్లో చెత్తా చెదారం వేయడంతో ఇబ్బంది పడుతున్నాం. కాలనీల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగు నిల్వ ఉంటోంది. దీంతో దోమలు, ఈగలు పెరిగిపోయాయి. మురుగును తొలగించాలని మున్సిపాలిటీ వారికి చెప్పినా ఫలితం శూన్యం.

– శివకుమార్, పరిగి పట్టణ వాసి

ప్రజారోగ్యంపై శ్రద్ధ చూపాలి



పట్టణంలో పారిశుద్ధ్యం లోపించి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. చెత్త తీసుకెళ్లడానికి ఆటోలు రావటం లేదు. అధికారులకు చెప్పినా ఇటువైపు చూడటం లేదు. అసలే వ్యాధుల కాలం. ఆపై పేరుకుపోయిన చెత్తాచెదారంతో అనారోగ్యం పాలవుతున్నాం. ప్రజారోగ్యం పట్ల మున్సిపల్ అధికారులు శ్రద్ధ చూపాలి.

– శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్

అధిక కేసులు నమోదు

ప్రతిరోజు 350 నుంచి 500 వరకు వైరల్ ఫీవర్ కేసులు నమోదు అవుతున్నాయి. వాటిలో ఐదారు డెంగీ, మలేరియా కాగా.. మిగతా వన్నీ వాతావరణ మార్పులతో వచ్చిన జ్వర పీడితులే ఉంటున్నారు. అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి, తగిన చికిత్స అందజేస్తున్నాం. జాగ్రత్తలు సూచిస్తున్నాం.

– షాజియా ఫర్హానా, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, పరిగి

ఓటరు జాబితాలో 150 పేర్ల తొలగింపు

కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం: కాంగ్రెస్ నేత

బంట్వారం: పలు కారణాలు చూపుతూ ఓటరు జాబితా నుంచి 150 మంది పేర్లను తొలగించిన కోట్‌పల్లి మండలం కరీంపూర్ జీపీ కార్యదర్శి సుభాష్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అయూబ్ అన్సారీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓటర్లతో పాటు, ప్రతిపక్ష పార్టీల అభ్యంతరాలను స్వీకరించకుండానే పేర్లను ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. కొత్తగా ఓటరు నమోదుకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు పెడితే సెక్రెటరీ అప్రూవల్ చేయడం లేదని ఆరోపించారు. కుట్రపూరితంగా వ్యవహరించిన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఇదే విషయమై జీపీ కార్యదర్శిని సంప్రదించగా చనిపోయిన వ్యక్తులతో పాటు డబుల్ పేర్లు ఉన్న ఓటర్లను తొలగించినట్లు చెప్పారు. సదరు ఓటర్లకు తెలియజేసే తీసేశామని వెల్లడించారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం

యాలాల: తాండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన దేవనూరు వాసి మంత్రి వెంకటయ్యను గురువారం గ్రామస్తులు సన్మానించారు. బీఆర్ఎస్ యువన విభాగం మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆయనకు పూలమాల, శాలువా కప్పి అభినందనలు తెలిపారు. మార్కెట్ కమిటీ తరపున రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఇందులో సర్పంచ్ శివకుమార్, మాజీ ఎంపీటీసీ వెంకటయ్యగౌడ్, మాజీ డైరెక్టర్ ఆశన్న, నాయకులు ఖాసీం, కిరణ్‌కుమార్, గోపాల్, కృష్ణ ఉన్నారు.

మోదీ సభకు తరలిరావాలి



మర్పల్లి: రాజవర్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న మల్లేశ్‌యాదవ్ తదితరులు

కార్యకర్తల సమావేశంలో బీజేపీ నాయకులు

మర్పల్లి: అక్టోబర్ 1వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించనున్న ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభకు బీజేపీ నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలను తరలించి విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జి రాజవర్ధన్‌రెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సభ సన్నాహక సమీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని ప్రతి బూత్ కమిటీ నుంచి సభకు తరలించే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఇందులో వికారాబాద్ పాలక్ విద్యాసాగర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నవీన్, జిల్లా నాయకులు పాండుగౌడ్, బలరాంగౌడ్, రామేశ్వర్‌రెడ్డి, లక్ష్మణ్, మండల నాయకులు మధుకర్, ప్రవీణ్ గౌడ్, బసవలింగం, శ్రీధర్‌రెడ్డి ఉన్నారు. అనంతరం రాజవర్ధన్ రెడ్డిని మల్లేశ్‌యాదవ్ శాలువ కప్పి సన్మానించారు.

విజయవంతం చేయాలి

దౌల్తాబాద్: మోదీ బహిరంగసభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమదేవి అన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా మోదీ పాలన సాగిస్తున్నారని చెప్పారు. నాయకులు చందలాహోటీ, వెంకటయ్య, సతీష్, నర్సింహులు, బుగ్గప్ప ఉన్నారు.

జైభీమ్ యువజన సంఘం ఏర్పాటు

బొంరాస్‌పేట: మండల పరిధి తుంకిమెట్లలో తొలిసారిగా జైభీమ్ యువజన సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురువారం పోచప్పగుడి వద్ద ఏర్పాటైన సమావేశంలో నూతన కమిటీని నియమించారు. కమిటీ అధ్యక్షుడిగా తోలు యాదగిరి అలియాస్ ప్రకాశ్, ఉపాధ్యక్షుడు ఐనెల్లి నర్సింహులు, ప్రధాన కార్యదర్శి దీపక్, కోశాధికారి ఓంకార్‌తో పాటు 30మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేడ్కర్ ఆశయసాధన కోసం జైభీమ్ నినాదంతో పనిచేస్తామని నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేసింది. ఇందులో అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు డప్పు శ్రీనివాస్, నాయకులు మాసని వెంకటయ్య, తోలు వెంకటయ్య, చిన్నికృష్ణ ఉన్నారు.

1న సాయన్న విగ్రహావిష్కరణ

పరిగి: అక్టోబర్ 1న పట్టణ కేంద్రంలో నిర్వహించే పండగ సాయన్న విగ్రహావిష్కరణలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని వైస్‌ఎంపీపీ సత్యనారాయణ కోరారు. గురువారం మండల పరిధి మాధారం, రంగాపూర్, బసిరెడ్డిపల్లి గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల కోసం పండగ సాయన్న ఎంతో కృషి చేశారని చెప్పారు. సంఘం నాయకులు పర్షమోని బాబు, శ్రీశైలం, నర్సింహులు, పాపయ్య ఉన్నారు.

ఆర్థిక సహాయం

పెద్దేముల్: గాజీపూర్ గ్రామానికి చెందిన కుర్వ న్యాలి ఆశప్ప(70) గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ వీరప్ప బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు.

ప్రపంచ శాంతికి కృషి చేయాలి



తాండూరు టౌన్: శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

మహమ్మద్ ప్రవక్త జయంతిలో వక్తలు

తాండూరు టౌన్: ప్రపంచ శాంతికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ముస్లిం మత పెద్దలు కోరారు. మహమ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకొని గురువారం తాండూరు పట్టణంలో ముస్లింలు మిలాద్ ఉన్ నబీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవక్త కీర్తనలను ఆలపిస్తూ పుర వీధుల గుండా శాంతి ర్యాలీ తీయగా.. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వేడుక నేపథ్యంలో పలువురు యువకులు రక్తదానం చేశారు.

కులమత భేదం లేకుండా..

పెద్దేముల్: ముస్లిం యూత్ ఆధ్వర్యంలో మండల కేంద్రం గ్రామ జీపీ వద్ద గురువారం మిలాద్ ఉన్ నబీ(మహమ్మద్ ప్రవక్త) జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కులమతాలకు అతీతంగా శుభకాంక్షలు తెలుపుకున్నారు. అందరి దేవుడు ఒక్కడేనని, కులమత భేదం లేకుండా పండుగలు జరుపుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు ధారాసింగ్ సూచించారు. ఉత్సవాలు చేసుకోవటంతో దైవ చింతన పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల కుమార్, మైనార్టీ రాష్ట్ర నాయకుడు రియాజ్, ముస్లిం, గ్రామ పెద్దలు ఆజంఖాన్, శిబ్లి, ముస్లిం వెల్ఫేర్ మండల యూత్ అధ్యక్షుడు మహమ్మద్ అన్వర్, ఉపాధ్యక్షుడు ఫయాజ్, జనరల్ సెక్రటరీ జమీర్, శంకర్ డాక్టర్, రవి శంకర్, షబ్బీర్, నర్సింహులు, రాజు, శీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్‌లో..

కొడంగల్: మిలాద్ ఉన్ నబీ (మహమ్మద్ ప్రవక్త) జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జామామజీద్ నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ఊరేగింపు నిర్వహించారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ర్యాలీలో పాల్గొని ముస్లిలకు శుభాకాంక్షలు చెప్పారు. ఇందులో కౌన్సిలర్ మధుయాదవ్, బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, ఎమ్ఐఎమ్ తాలూకా అధ్యక్షుడు ఎస్‌బీ గుల్షన్, గౌసన్ ఉన్నారు.

మహాప్రసాదం

- అట్టహాసంగా గణపతి లడ్డూల వేలం
- సొంతం చేసుకునేందుకు భక్తుల ఉత్సాహం



ధారూరు: నెత్తిన లడ్డూతో భక్తుడు



పూడూరులో..



చన్గోముల్‌లో..



కుల్కచర్ల: ముజాహిద్‌పూర్‌లో రూ.50వేలకు లడ్డూను సొంతం చేసుకున్న భక్తుడు టోపియా

ధారూరు: నవ రాత్రులు నిత్యపూజలందుకున్న గణపతి చేతిలోని లడ్డూను సొంతం చేసుకునేందుకు భక్తులు ఉత్సాహం చూపారు. ఆ మహాప్రసాదాన్ని కైవసం చేసుకోవటానికి వేలం పాటలో పోటీ పడ్డారు. ధారూరు మండలం కేరెల్లి హనుమాన్ దేవాలయంలో నెలకొల్పిన వినాయకుని లడ్డూను గురువారం వేలంలో మంగమ్మోళ్ల సంగారెడ్డి అనే భక్తుడు రూ.1.03 లక్షలకు సొంతం చేసుకున్నాడు. ఇందులో చెన్నారెడ్డి, దమాకర్‌రెడ్డి, నాగారెడ్డి ఉన్నారు.

కంకణాలపల్లిలో రూ.51 వేలు

బంట్వారం: కోట్‌పల్లి మండలం కంకణాలపల్లి గణేశ్ లడ్డూ రూ.51 వేలు పలికింది. నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన వేలంలో గ్రామానికి చెందిన భక్తులు కరుణాకర్‌రెడ్డి ఆయన సోదరుడు దయాకర్ రెడ్డిలు లడ్డూను దక్కించుకున్నారు. ఇందులో సర్పంచ్ చంద్రకళ, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

పూడూరులో..

పూడూరు: పూడూరు మండల పరిధి గ్రామాల్లో వినాయకుడి సన్నిధిలో నిర్వహించిన వేలం పాటలో భక్తులు లడ్డూను సొంతం చేసుకునేందుకు పోటీపడ్డారు. చన్గోముల్‌లో నిర్వహించిన వేలంలో రూ.3 లక్షల 11వేలకు సత్యనారాయణగౌడ్, పూడూరులో రూ.1లక్ష 3వేలకు హరీశ్వర్‌రెడ్డిలు లడ్డూను కైవసం చేసుకున్నారు.



బంట్వారం: లడ్డూతో కరుణాకర్‌రెడ్డి సోదరులు



దోమ: దొంగఎన్కేపల్లిలో రూ.50వేలకు లడ్డూను సొంతం చేసుకున్న గంగారపు రాజు

వినాయక.. సెలవిక

చవితి నవరాత్రోత్సవాల్లో భాగంగా 11రోజుల పాటు నిత్యపూజలందుకున్న వినాయకుడి నిమజ్జన వేడుక వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచే భక్తులు, నిర్వాహకులు ప్రత్యేక పూజాకార్యక్రమాలు, అన్నదానం నిర్వహించారు. అనంతరం శోభాయాత్రగా వినాయకుడిని జై బోలో గణపతి మహరాజ్‌కు జై, గణపతి బప్పా మోరియా, వెళ్లిరా వినాయకా అంటూ లంబోదరున్ని గంగమ్మ ఒడికి చేర్చారు.

– సాక్షి, నెట్‌వర్క్



వికారాబాద్ రూరల్: వినాయకుడి శోభాయాత్రలో యువతీయువకుల సందడి



వికారాబాద్: న్యూగంజ్‌లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆనంద్



కొడంగల్: లాహోటీ కాలనీ వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



కుల్కచర్ల: ఇప్పాయిపల్లిలో మహిళల ఆటాపాట



కుల్కచర్ల: కామునిపల్లిలో.. శైలందర్ రెడ్డి తదితరులు



వికారాబాద్: నృత్యం చేస్తున్న భక్తులు



పరిగిలో ఉట్టికొడుతున్న యువకులు



యాలాలలో..



వికారాబాద్: పిట్టల సంఘం ఆధ్వర్యంలో..